## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:327 | సోమవారం జూన్ 29, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం

- మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం.
- 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' అవార్డు ప్రదానం.
- పర్యావరణ పరిరక్షణలో కృషికి అంతర్జాతీయ గుర్తింపు.
- భారత ప్రజలకు అవార్డును అంకితం చేసిన ప్రధాని.
- సుస్థిర అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని మోదీ వ్యాఖ్యలు.



ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవ పురస్కారం లభించింది. సీషెల్స్ దేశ అత్యున్నత 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ ఆయనకు అవార్డు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, సుస్థిర అభివృద్ధి సాధించడంలో ప్రపంచ దేశాలకు నాయకత్వం వహిస్తున్నందుకుగానూ సీషెల్స్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ సీషెల్స్ దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్న భారత ప్రజలందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ఈ అవార్డును అత్యంత గౌరవంగా స్వీకరిస్తున్నా. వాతావరణ మార్పులతో సతమతమవుతూ, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న అన్ని దేశాల ప్రజలకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నా. అందరూ ఏకమై పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. మన గ్రహాన్ని మరింత పచ్చగా, సుస్థిరంగా మార్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ, అందుకు అన్ని దేశాలూ ముందుకు రావాలి. అప్పుడే అది సాధ్యపడుతుంది" అని మోదీ పేర్కొన్నారు.

మొహర్రంలో విషప్రయోగం కుట్ర: మహిళకు వచ్చిన అనుమానంతోనే భగ్నం

వాతావరణ పరిరక్షణ అంశంలో ప్రధాని మోదీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఇదే తొలిసారి కాదు. ఆహార భద్రత, వ్యవసాయంలో తీసుకొస్తున్న మార్పులు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాల్లో ఆయన చేసిన కృషికి గానూ మే 2026లో ప్రపంచ వ్యవసాయ, ఆహార సంస్థ (ఎఫ్ఏఓ) ఆయనకు 'అగ్రికోలా మెడల్'ను బహూకరించింది. 2018లో సుస్థిర ఆర్థికాభివృద్ధి, ప్రపంచ సహకారం, సమ్మిళిత అభివృద్ధి రంగాల్లో ఆయన సేవలకుగానూ సియోల్ శాంతి బహుమతి వరించింది. అదే ఏడాది ఐక్యరాజ్యసమితి.. 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డుతో సత్కరించింది.

# కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారు: సీఎం రేవంత్‌రెడ్డి



- కేసీఆర్ కుటుంబానికి ప్రజలు మళ్లీ అవకాశం ఇవ్వరని వ్యాఖ్య.
- పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం అందిస్తున్నామని వెల్లడి.
- 30 నెలల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు.
- ఎవరు అడ్డుకున్నా మూసీ ప్రక్షాళన ఆగదని స్పష్టం.
- వచ్చే ఎన్నికలలోపు ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ.

నల్గొండ: పదేళ్లు పదవులు అనుభవించి రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎంతోమంది త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధిస్తే.. పదవులు మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవించిందని విమర్శించారు. ఆ కుటుంబానికి మళ్లీ అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. నల్గొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నాగార్జున కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు.

### బీఆర్ఎస్ హయాంలో పేదల ఇళ్ల గురించి ఆలోచించలేదు

"గ్రామగ్రామాన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తుంటే బీఆర్ఎస్ వాళ్లకు కడుపు మండుతోంది. పదేళ్లపాటు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు కానీ.. పేదల ఇళ్ల గురించి ఆలోచించలేదు. ఏటా రూ.16వేల కోట్లు ఖర్చు చేసి పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం. 30 నెలల్లోనే రైతుల ఖాతాల్లో రూ.1.56లక్షల కోట్లు జమ చేశాం. యూరియా సరఫరాలో కేంద్రం సహకరించకపోయినా కష్టపడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ ఇవాళ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నాం. 30 నెలల్లోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం. దేశంలో గతంలో ఎన్నడూ జరగని కులగణనను రాష్ట్రంలో చేపట్టాం. మా ఒత్తిడితోనే కేంద్రం కూడా జనగణనతో కులగణన చేస్తామని చెప్పింది.

### మంత్రి పదవిని త్యాగం చేసిన వ్యక్తి కోమటిరెడ్డి

తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలిసిన అందరికీ నల్గొండ చరిత్ర తెలుసు. తొలిదశ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవిని త్యాగం చేశారు. మలిదశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. నల్గొండ జిల్లా ప్రజలు గర్వించేలా ఆయన దీక్ష కూడా చేశారు. వందల మంది త్యాగాలు చేసి తెలంగాణ సాధిస్తే దాన్ని బీఆర్ఎస్ నేతలు వాళ్ల ఖాతాలో వేసుకున్నారు. పెట్రోల్ పోసుకుని అగ్గిపెట్టె తెచ్చుకోని వాళ్లు త్యాగాలు చేసినట్లు చెప్పుకొంటున్నారు. పెట్రోల్ పోసుకుని ప్రాణాలు అర్పించిన శ్రీకాంతాచారి త్యాగాన్ని ఏమనాలి?

### ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన ఆగదు

మూసీ కాలుష్యం తమ పాలిట విషంగా మారిందని నల్గొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి ప్రజలకు మేలు చేస్తామంటే దాన్ని కూడా పలువురు నేతలు వ్యతిరేకిస్తున్నారు. ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన ఆగదు. ఫాంహౌస్‌లో మెషిన్లు పెట్టుకుని భార్యాభర్తల ఫోన్లు కూడా దొంగచాటుగా విన్నారు. నిజాలు మాట్లాడే అలవాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఏనాడూ లేదు. ఆ పాపాల భైరవుడు మళ్లీ అధికారంలోకి రావాలని ఇద్దరు నేతలు తిరుగుతున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చ పెడతాం. దానికి సిద్ధమా? రూ.లక్ష కోట్లతో కేసీఆర్, హరీశ్‌రావు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలి మూలన పడింది. వైఎస్ఆర్ చేపట్టిన ఎస్ఎల్‌బీసీని పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి పోస్టర్ ఆవిష్కరణ

- వైఎస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా విడుదల
- జూలై 8న ఘనంగా జయంతి వేడుకలు
- కైపు వెంకటకృష్ణారెడ్డి సారథ్యంలో రూపకల్పన
- ఇడుపులపాయ వైయస్ ఘాట్‌లో ప్రత్యేక కార్యక్రమాలు
- కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా పాల్గొనాలి



హైదరాబాదు, జూన్ 28 :
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌ను వైఎస్ షర్మిల రెడ్డి ఆవిష్కరించారు.

2లో

## కనకదుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి: రామకృష్ణ బాబు

- అమ్మవారి కృపతో రాష్ట్రం ముందుకు
- చంద్రబాబు పరిపాలనలో భారీగా పెట్టుబడులు
- భావితరాల బిడ్డలకు బంగారు భవిష్యత్తు
- దుష్ట ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు
- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు

2లో



## తోతాపురి మామిడి రైతులకు కేంద్రం అండగా నిలవాలి

- మామిడి రైతుల కోసం ప్రత్యేక స్కీం అమలు చేయాలి
- రూ.281 కోట్ల ఆర్థిక సహకారం ఇవ్వాలి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం చంద్రబాబు లేఖ
- మ్యాంగో పల్ప్ ఎగుమతులు నిలిచిపోవడంతో ధరల పతనం
- రాష్ట్ర ప్రభుత్వం కిలోకు రూ.4 అదనంగా ఇవ్వాలని నిర్ణయం



2లో

## బీఆర్ఎస్.. హెచ్ఆర్ఎస్ అవుతుంది: మంత్రి కోమటిరెడ్డి




- మూసీ పునరుజ్జీవంతో కాలుష్యం తగ్గిస్తామని హామీ.
- నల్గొండకు గత ప్రభుత్వాలు నిధులు ఇవ్వలేదని విమర్శ.
- బీఆర్ఎస్ త్వరలో హెచ్ఆర్ఎస్‌గా మారుతుందని ఎద్దేవా.
- ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొనసాగుతోందన్నారు.
- ఉమ్మడి నల్గొండలో 12 సీట్లు గెలుస్తామని ధీమా.

నల్గొండ: ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల మూసీ కష్టాలు త్వరలోనే తొలగుతాయని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మూసీ పునరుజ్జీవంతో జిల్లాలో కాలుష్యాన్ని తగ్గిస్తామని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్, అంతకుముందు కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ జిల్లాకు నిధులు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఇప్పుడిప్పుడే నిధులు వస్తున్నాయన్నారు. నల్గొండ జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన సందర్భంగా నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన సభలో కోమటిరెడ్డి మాట్లాడారు.

2లో

# లోహ్‌ఘడ్ కోటలో సీన్ రీక్రియేషన్!

## డమ్మీ బాడీతో ఘటనను పునర్నిర్మించిన పోలీసులు





చేతన్ (మృతుడు)


సీయా (నిందితురాలు)


అఫ్తాబ్ (నిందితుడు)

**ప్రధాన అంశాలు**

- లోహ్‌ఘడ్ కోటలో సీన్ రీక్రియేషన్‌ను చేపట్టిన పోలీసులు.
- డమ్మీ బాడితో ఘటనను పునర్నిర్మించిన దర్యాప్తు బృందం.
- ఘటన జరిగిన మార్గాన్ని చూపించిన నిందితురాలు సియా.
- చేతన్‌ను కూడా విడిగా ఘటనాస్థలానికి తీసుకెళ్లనున్న పోలీసులు.
- హత్యకు గల కారణాలు, నిందితుల ఆన్‌లైన్ కార్యకలాపాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

2లో

## పోలియో రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పల్స్ పోలియో

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మంత్రి సవిత
- ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి ప్రారంభం
- రూ.6.5 కోట్ల వ్యయంతో బూత్‌ల ఏర్పాటు
- పోలియో నిర్మూలనకు తల్లిదండ్రులు సహకరించాలి
- ప్రజాసేవే ప్రభుత్వ ప్రధాన బాధ్యత

2లో



# సంపాదకీయం

## ఆపలేని ఆ ఐదు అంటే భయం!

భారతీయ సమాజం మారుతోంది. అనూహ్య వేగంతో మారుతున్న సామాజిక ధోరణులను, రాజకీయాలు పోతోన్న పోకడలను నేను చాలా సంవత్సరాలుగా నిశితంగా గమనిస్తున్నాను. ఒక పెద్ద మార్పుగా కనిపించేది కాలంలో తాత్కాలికమైనదిగాను, ప్రభావశీలతలో అప్రధానమైనదిగాను తేలిపోతుంది. కనిపించే ప్రతి మేఘమూ నిలబడి వర్షించదు. చిరుజల్లు వెదజల్లి సాగిపోతోంది. చెప్పవచ్చిన దేమిటంటే మన జీవనగంగలో ప్రతి ప్రవాహమూ లోతైనది కాదు. ఎండిపోతోన్న తావులు అందులో ఎన్నో ఉన్నాయి.భారతదేశ చరిత్రలో 1947 ఒక కీలక సంవత్సరం. అదొక కొత్త ఆరంభం. దరిమిలా మన జాతి జీవనంలో అనేక ప్రభావాలు, ప్రాబల్యాలను దేశప్రజలు గుర్తించారు. అయితే అవి చాలా వరకు స్వల్పకాల అద్భుతాలుగా మిగిలిపోయాయి. ఆరంభదశలో ఉన్న మార్పులు అనేకం విశాల ప్రజానీకం దృష్టికెక్కలేదు. అయితే ఈ మార్పులు సంఖ్యానేక భారతీయుల జీవితాలను మౌనంగా ప్రభావితం చేస్తున్నాయి. ఉదాహరణకు గాంధీజీ మహాత్ముడిగా భాసించారు. ఎందరో ఆయన్ను దైవ సమానుడిగా గౌరవించారు. గాంధేయవాదుల సంఖ్య తక్కువేమీ కాదు. గాంధేయ జీవన విధానం, అహింస, సత్యాగ్రహం, చరఖా, పౌర ఉల్లంఘన మొదలైనవి గాంధీ అనంతరం రెండు దశాబ్దాలకు మించి మనగలగలేకపోయాయి. స్వాతంత్ర్యానంతరం శీఘ్ర పట్టణీకరణ పెరుగుదలను చాలా తక్కువ మంది ఊహించారు. మరింత తక్కువ మంది వాతావరణ మార్పును గుర్తించారు. అంతకంటే చాలా తక్కువ మంది సమాజం, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి మధ్య సంకీర్ణ సంబంధాన్ని అర్థం చేసుకున్నారు.

'జోస్యం చెప్పడం ఒక కష్టసాధ్యమైన విషయం. ముఖ్యంగా భవిష్యత్తు గురించి అయితే' అని నీల్స్ బోర్ (ఇరవయో శతాబ్ది వైజ్ఞానిక విప్లవకారుల్లో అగ్రగణ్యుడు) అన్నారు. ఆయన తాత్విక హాస్యంలో సామాన్య వివేకం పరిపూర్ణంగా ఉన్నది. అయినప్పటికీ భవిష్యత్తు అనే నిషిద్ధ ప్రదేశాన్ని దర్శించేందుకు నేను సాహసిస్తున్నాను. మన సమాజ జీవితంలో అయిదు ధోరణులు క్రమ క్రమంగా శక్తిని, వేగాన్ని పుంజుకోవడాన్ని నేను గమనించాను. వాటిని నేను ఏవగించుకుంటున్నాను, కొన్నిటికి భయపడుతున్నాను కూడా. అయితే అవి ఆపడానికి వీలు లేనివి. ఎవరూ ఆపలేనివిగా కనిపిస్తున్నాయి.

మన ప్రజాస్వామ్యం క్షీణిస్తోంది. ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజల కొరకు పాలనే ప్రజాస్వామ్యం. ఇది ఒక సార్వజనీన సత్యం. వ్యక్తులు స్వేచ్ఛగా జన్మిస్తారు. అనేక స్వేచ్ఛల విషయంలో వారికి స్వతస్సిద్ధ హక్కులు ఉంటాయి. ప్రజల హక్కులను గౌరవించి, వాటిని కాపాడే ప్రభుత్వమే ప్రజాస్వామిక ప్రభుత్వం.. ప్రజల హక్కులను పరిరక్షించి, వాటిని ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి తీసుకువచ్చేందుకు స్వతంత్ర సంస్థలను నెలకొల్పడం ప్రజాస్వామ్య ప్రభుత్వ విధ్యుక్త ధర్మం. ఈ కర్తవ్య నిర్వహణను సక్రమంగా పాటించని ప్రభుత్వం ప్రజాస్వామిక ప్రభుత్వం కానేరదు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యం, భావప్రకటనా స్వేచ్ఛ అంతకంతకూ తగ్గిపోతున్నాయని ఫ్రీడమ్ హౌస్, వీ--డెమ్ ఇనిస్టిట్యూట్, రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ మొదలైన సంస్థలు నిర్ధారిస్తున్నాయి. వివిధ సూచికల ఆధారంగా ఏ దేశాలు స్వేచ్ఛాయుతమైనవో, ఏ దేశాలు స్వేచ్ఛాయుతమైనవి కావో అవి వర్గీకరిస్తాయి. కేవలం ఎన్నికల నిర్వహణను మాత్రమే కాకుండా, కొన్ని నిర్దిష్ట ప్రమాణాల ప్రాతిపదికన అవి నిర్ణయానికి వస్తాయి. మొత్తం మీద ప్రజాస్వామ్య పాలన విషయంలో చాలా దేశాల స్కోరు అంతకంతకూ పడిపోతోంది. 2005లో భారత్ స్కోరు 77 కాగా అది ఇప్పుడు 63--67 మధ్య ఉన్నది. భారత్ కేవలం ఒక 'ఎన్నికల ప్రజాస్వామ్యం' మాత్రమేనని వీ--డెమ్ అభిప్రాయపడింది. మన దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరగడం క్రమంగా తగ్గిపోతోంది. ప్రజాస్వామిక పాలనకు సంబంధించి ప్రపంచంలో మన స్థానం పడిపోతుండడం పట్ల భారత ప్రజలు కలతచెందడం లేదు. ప్రభుత్వాలు సమకూరుస్తున్న సంక్షేమ చర్యలకు వారు సంతృప్తి చెందుతున్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకిరావడం వారిని ఆనందపరుస్తోంది. ప్రజాస్వామిక పాలనలో చైనా స్కోరు చాలా సంవత్సరాల పాటు 9/100గా ఉన్నది. అయితే చైనా ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్ని అంతర్జాతీయ సంస్థల నివేదికలు ఘంటాపథంగా చెప్పాయి. భారత్ సైతం అదే మార్గంలోకి వెళ్లవచ్చు.

దేశ ఆర్థికవ్యవస్థ ఆరోగ్యదాయకంగా ఉందని చెప్పగలమా? మన ఆర్థిక వ్యవస్థలోని అనేక రంగాలలో డ్యూపోలీ (ద్విస్వామ్యం-- ఒక మార్కెట్‌లో ఒక ఉత్పత్తి లేదా సేవను అందించేవి కేవలం రెండు ప్రధాన కంపెనీలు ఉండడం) లేదా ఒలిగోపోలీ (పరిమితస్వామ్యం-- ఒక మార్కెట్‌లో పెద్ద విక్రేతలు వేళ్ల మీద లెక్కపెట్టదగిన కొద్దిమంది మాత్రమే ఉండడం) ప్రాబల్యంలోకి వెళ్లిపోవచ్చు. విమానయానం, టెలికమ్యూనికేషన్స్, సిమెంట్, స్టీల్, విద్యుత్, ఫార్మా, పెట్రోలియం, రక్షణ ఉత్పత్తులు, మైనింగ్, కిరాణం మొదలైనవి అందుకు నిదర్శనాలు. మిగతా రంగాలలో కూడా త్వరలోనే ఇదే తరహా ధోరణులు ప్రబలిపోవచ్చు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈ)లు దాదాపుగా అంతరించిపోవచ్చు. ఎన్జీవో అణచివేతకు గురవుతాయి. మొత్తం మీద పరిస్థితులు పూర్తిగా గుత్తాధిపత్య సంస్థలకు అనుకూలంగా మారతాయి. పెట్టుబడి, శ్రమశక్తి మధ్య సమతౌల్యత యథావిధిగా పెట్టుబడికి అనుకూలంగా ఉండడమే కొనసాగుతుంది. ఆదాయ అసమానతలు మరింతగా పెరుగుతాయి. ఆర్థిక సమానత్వాలు అసాధ్యమైపోతాయి. వలసలు పెరిగిపోతాయి. అస్తిత్వాలు అర్థం కోల్పోతాయి. చాలా పెద్ద నగరాలు కాస్మోపాలిటన్ నగరాలుగా పరిణమిస్తాయి. భాషల, మతాల, సంస్కృతుల మేళవింపు నెలవులుగా ఆ మహానగరాలు వెలుగొందుతాయి. అనేక పట్టణాలు సైతం అదే రీతిలో అభివృద్ధి చెందుతాయి. పట్టణీకరణ ధోరణులు వ్యాప్తి చెందుతాయి. మాస్ ట్రాన్సిట్ సిస్టమ్ (నగరాల్లోని లక్షలాది ప్రజలు ఒకేసారి సురక్షితంగా, తక్కువ ఖర్చుతో ప్రయాణించడానికి ఉపయోగపడే ప్రజా రవాణా వ్యవస్థ) అభివృద్ధి చెందుతుంది. ఏ ఒక్కరూ 'ఒక ప్రదేశానికి చెందినవారై' ఉండరు. 'స్వస్థలం' అనే భావన ఉమ్మడి కుటుంబ ఆచారం వలే అంతరించిపోతుంది. నిత్యం తటస్థపడే వ్యక్తులలో అత్యధికులు కొత్తవారై ఉంటారు. స్నేహ సంబంధాల పరిధి కుంచించుకుపోతుంది. సోషల్ మీడియా, చాటింగ్ యాప్స్ వీడియో కాల్స్ ద్వారానే సంబంధాలు ఏర్పడతాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే మనుషుల మధ్య ప్రత్యక్ష సంబంధాలు, భావోద్వేగాలు తగ్గిపోతాయి. మనుషుల మధ్య సంభాషణలు స్మార్ట్ ఫోన్లు మొదలైన ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా సంధానమవుతాయి. 'ఏ మనిషీ ఒక ద్వీపం కాదు' అన్న భావన తప్పు అని రుజువవుతుంది. ఆత్మీయతలు, భావోద్వేగాలు కాకుండా వ్యాపార లావాదేవీలే మనుషుల మధ్య సంబంధాలను నిర్ణయిస్తాయి.

సాంస్కృతిక జాతీయవాదం ప్రబలిపోతుంది. మైనారిటీ వర్గాలలో భయాందోళనలు పెరిగిపోతాయి. శాస్త్రం(సైన్స్)ను మిథ్యాశాస్త్రం (సూడో--సైన్స్) నుంచి వేరు చేసే రేఖ చెదిరిపోతుంది. పురాణాల మిడి మిడి జ్ఞానాన్ని సైన్స్‌గా, కల్పిత గాథలు చరిత్రగా, ఆచారాలను సాంకేతికతగా ప్రచారం చేస్తారు. రుజువుల ఆధారంగా సత్యాన్ని ఆవిష్కరించే పద్ధతులు తిరస్కరణకు గురవుతాయి. పురాణ గాథలు, పునర్జన్మలు వేదాలలోని జీవశాస్త్ర విషయాలపై మరింత లోతైన పరిశోధన చేయవల్సిందిగా ఐఐటీలపై ఒత్తిడి పెరిగే అవకాశమున్నది. సాంస్కృతిక పునరుద్ధరణ అనేది ఆలయాల పునర్నిర్మాణం, హిందూ మత పండుగల నిర్వహణ చుట్టూ పరిభ్రమిస్తుంది. పలు పట్టణాలలో మాంసం విక్రయశాలలను మూసివేయవచ్చు. పశ్చిమ బెంగాల్‌ను అనుసరించి మధ్యాహ్న భోజన పథకంలో కోడిగుడ్లను ఇవ్వడాన్ని నిలిపివేస్తారు. మరిన్ని రాష్ట్రాలు ఉమ్మడి పౌరస్మృతులను ఆమోదించి అమలులోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నది. హిందూత్వ అజెండా పట్ల వ్యతిరేకతను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తారు. ఒకే ఒక్క భాషలో మాట్లాడగల, రాయగల సామర్థ్యమున్న బాలల, వయోజనుల సంఖ్య మరింతగా పెరగడం ఖాయం (ఆ ఏకైక భాష హిందీ కాక మరేమవుతుంది?). మతపరమైన, భాషాపరమైన, జాతిపరమైన మైనారిటీలు నిత్యం భయాందోళనలతో బతికే పరిస్థితులు దాపురిస్తాయి.

ఇంతవరకు పేర్కొన్న పరిస్థితుల పర్యవసానాలు ఏమిటి? 144 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తు ఎలా పరిణమించనున్నది? ఈ జనాభా 167 కోట్లకు పెరిగి, ఆ తరువాత క్రమంగా తగ్గిపోవడం ప్రారంభమవుతుంది. భారతీయులు ఆహారాన్ని, సరుకులను సమృద్ధంగా ఉత్పత్తి చేస్తున్నారు. వాటిని అధికాధికంగా

## పోలియో రహిత సమాజమే ధ్యేయం: మంత్రి సంధ్యారాణి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలియో రహితంగా దేశాన్ని తీర్చిదిద్దడమే ధ్యేయంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారన్నారు. 2008 తర్వాత పోలియో కేసు నమోదు కానప్పటికీ భవిష్యత్తులో చిన్నారులు పోలియో బారిన పడకుండా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారి భాస్కరరావు మాట్లాడుతూ.. జిల్లాలో 95,507 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో పల్స్ పోలియో రాష్ట్ర పరిశీలకురాలు డాక్టర్ మీనాక్షి, శివకుమార్, పట్టణ తెదేపా అధ్యక్షులు చిట్టి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్..

### హెచ్ఆర్ఎస్ అవుతుంది: మంత్రి కోమటిరెడ్డి

మొదటిపేజీ తరువాయి

"హ్యామ్ రోడ్లకు టెండర్లు పిలవకముందే అవినీతి జరుగుతోందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. పూటకో పేరు మార్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తోంది. నిన్న టీఆర్ఎస్, ఇవాళ బీఆర్ఎస్.. రేపు హెచ్ఆర్ఎస్ అవుతుంది. హెచ్ఆర్ఎస్ అంటే హరీశ్‌రావు రాష్ట్ర సమితి. కేసీఆర్ పదేళ్లపాటు నల్గొండ జిల్లాను మోసం చేశారు. కుర్చీ వేసుకుని ప్రాజెక్టులు కట్టిస్తానన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. కేసీఆర్ పదేళ్లపాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తోంది. రేషన్‌కార్డుపై సన్నబియ్యం ఇచ్చే ప్రభుత్వం మరొకటి లేదు. ప్రతి గ్రామంలో 30-40 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆయా ఇళ్లకు రూ.5లక్షల చొప్పున అందిస్తున్నాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 12 సీట్లనూ గెలుస్తాం" అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## కేతన్ హత్య సీన్ రీక్రియేషన్: ఇప్పుడు సియా.. తర్వాత చేతన్!

మొదటిపేజీ తరువాయి

పుణె బిజినెస్‌మ్యాన్ కేతన్ అగర్వాల్ మృతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దర్యాప్తులో పలు కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. ఈ నేపథ్యంలో సీన్ రీక్రియేషన్ కోసం ఘటన జరిగిన లోహ్‌గఢ్ కోటకు నిందితురాలు సియా గోయల్‌ను పోలీసులు తీసుకెళ్లారు. కేతన్ చనిపోవడానికి ముందు (ఖమ్ఖఅ ాూస్త్రుతీఝుశ్రీ వీబతీసవతీ ఝంవ) ఘటనాస్థలంలో ఏం జరిగిందో తెలుసుకునేందుకు పోలీసులు ఒక డమ్మీని ఉపయోగించారు. సియాను కోటవద్దకు తీసుకెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

"ఈ రోజు ఉదయం ఘటనాస్థలంలో సీన్ రీక్రియేషన్ చేపట్టాం. నిందితురాలిని, ఒక డమ్మీ బాడీని అక్కడకు తీసుకెళ్లాం. కేతన్‌ను ఎలా తోసివేశారో చూపించాలని సియాను అడిగాం. నేరం జరిగిన ప్రాంతానికి వెళ్లిన మార్గాన్ని ఆమె చూపించింది" అని పోలీసులు వెల్లడించారు. మరోవైపు సీన్ రీక్రియేషన్ కోసం చేతన్‌ను విడిగా తీసుకెళ్తామని చెప్పారు. పోలీసులు ఈ కేసును వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఈ నేరాన్ని ఎలా ప్లాన్ చేశారు..? ఘటన జరగడానికి ముందు, తర్వాత నిందితులు ఏం చేశారు..? వారి ఆన్‌లైన్ యాక్టివిటీ, హత్యకు గల కారణాలపై లోతుగా పరిశీలిస్తున్నారు.

పుట్టిన రోజు సాకు.. వద్దన్నా పట్టుబట్టి కేతన్‌ను తీసుకెళ్లి..

కేతన్‌ను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేకనే.. చేతన్‌తో కలిసి అతడి అడ్డు తొలగించుకునేందుకు ఈ నేరానికి పాల్పడినట్లు సియా అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. ఆమె ఫోన్ ఎప్పుడూ బిజీ వచ్చేదని, చేతన్ పేరును తరచూ ప్రస్తావించేదని కేతన్ కుటుంబ సభ్యులు ఆరోపించిన సంగతి తెలిసిందే. 'వారి బంధానికి అడ్డుగా ఉన్నాడనే కారణంతోనే తన కుమారుడిని హత్య చేశార'ని ఈ నెల 23న కేతన్ తండ్రి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సియా, చేతన్‌పై కేసు నమోదు చేశారు. గతంలో నిందితులిద్దరూ క్రికెట్ మ్యాచ్‌కు హాజరైన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సియా సోదరుడి ద్వారానే ఆ ఇద్దరికీ పరిచయం ఏర్పడినట్లు అధికారులు గుర్తించారు.

## కనకదుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి: రామకృష్ణ బాబు

మొదటిపేజీ తరువాయి

**విజయవాడ, జూన్ 28 (సదా మీకోసం):**
బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని నందమూరి రామకృష్ణ బాబు ఆకాంక్షించారు. విజయవాడలో వేంచేసి ఉన్న దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

**పెట్టుబడుల వెల్లువ**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని రామకృష్ణ బాబు తెలిపారు. పారిశ్రామికాభివృద్ధి వేగంగా పుంజుకుంటోందని, నూతన పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తోందని వివరించారు.

**బంగారు భవిష్యత్తు**

భావితరాల బిడ్డలకు బంగారు భవిష్యత్తు అందించే దిశగా ప్రస్తుతం రాష్ట్రం అడుగులు వేస్తోందని రామకృష్ణ బాబు తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని చెప్పారు. కొందరు చేసే దుష్ట ప్రచారాలను, తప్పుడు ఆరోపణలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

**కార్యక్రమ విశేషాలు**

అమ్మవారి దర్శన కార్యక్రమంలో భాగంగా ఆలయ అధికారులు, అర్చకులు రామకృష్ణ బాబుకు ఘన స్వాగతం పలికారు. వేద ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరంకి గురుమూర్తి, చెన్నుపాటి గాంధీ, కిలారి చంద్రశేఖర్, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు భాజపాపై నమ్మకముంది: నితిన్ నబీన్

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు భాజపాపై నమ్మకముందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. ఆ నమ్మకాన్ని పార్టీ బూత్ అధ్యక్షులు ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో భాజపా బూత్ అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ సహకారంతో భాగ్యనగరానికి విముక్తి కలిగింది. తెలంగాణ ఏర్పాటుకు భాజపా కూడా పోరాడింది. పార్లమెంట్‌లో సుష్మాస్వరాజ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం గళమెత్తారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. ఆ పార్టీపై వ్యతిరేకతతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదు. ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తోంది. తెలంగాణ అభివృద్ధి డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే సాధ్యం. కాంగ్రెస్‌ది భారతీయ ఆలోచన కాదు.. ఇటలీ ఆలోచన. 2028లో తెలంగాణలో భాజపా ప్రభుత్వం ఏర్పడుతుంది. నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాహసోపేతమైన నిర్ణయాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలి. వ్యక్తిగత విభేదాలను పక్కన పెట్టి సమన్వయంతో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పనిచేయాలి" అని నితిన్ నబీన్ దిశానిర్దేశం చేశారు.భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కలిసినా హైదరాబాద్ భాజపా అడ్డా అన్నారు. రానున్న ఎన్నికల్లో మూడు కార్పొరేషన్లనూ కైవసం చేసుకుంటామని చెప్పారు.

నగరంలో చిన్నపాటి వర్షాలకే రోడ్లు నదులను తలపిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్

## తోతాపురి మామిడి రైతులకు కేంద్రం అండగా నిలవాలి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని అధిగమించేందుకు చొరవ తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం లేఖ రాశారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం- ్రాణూూ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ పరిణామాలతో మ్యాంగో పల్ప్ ఎగుమతులు నిలిచిపోవడం, పరిశ్రమలు కొనుగోళ్లు ఆపడంతో తోతాపురి ధరలు పడిపోయాయని తెలిపారు.

**రూ.281 కోట్ల ఆర్థిక సాయం**

మామిడి రైతులను ఆదుకునేందుకు కేంద్రం రూ.281 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని ముఖ్యమంత్రి కోరారు. దేశంలోనే మామిడి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందని, రాష్ట్రవ్యాప్తంగా 3.99 లక్షల హెక్టార్లలో సాగవుతూ 52.65 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తోందని వివరించారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప జిల్లాల్లో దాదాపు 91,011 హెక్టార్లలో తోతాపురి రకం సాగవుతోందని పేర్కొన్నారు.

**మార్కెట్ ధరలు కుప్పకూలడంతో ఇబ్బందులు**

దీని ద్వారా 8.65 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తూ లక్షలాది రైతు కుటుంబాలకు జీవనాధారంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. అయితే ప్రస్తుత సీజన్‌లో పెట్టుబడి వ్యయం పెరగడం, మార్కెట్ ధరలు కుప్పకూలడంతో మామిడి రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని వివరించారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని 7.03 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి కొనుగోళ్లకు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు.

**కిలోకు రూ.4 అదనపు సాయం**

దీంట్లో భాగంగా కిలోకు అదనంగా రూ.4 చొప్పున మామిడి రైతులకు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ మేరకు ్రాణూూ కింద కేంద్రం మద్దతివ్వాలని కోరారు. ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు జరిగే కొనుగోళ్లకు కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీంను అమలు చేసేలా చూడాలని కేంద్రమంత్రికి రాసిన లేఖలో ముఖ్యమంత్రి తెలిపారు.

## పోలియో రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పల్స్ పోలియో

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని మధురా నగర్‌లో ఆదివారం ఆమె ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియో నిర్మూలనకు ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని కోరారు.

**భారీ వ్యయంతో బూత్‌ల ఏర్పాటు**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సుమారు రూ.6.5 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని అన్ని సచివాలయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మొబైల్ పోలియో బూత్‌ల ద్వారా దీనిని నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను సంపూర్ణ పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

**ప్రభుత్వాల సమిష్టి కృషి ఫలితం**

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. పోలియో రహిత భారతదేశ నిర్మాణమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలియో నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించి, తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువచ్చామని తెలిపారు. ఈ మహమ్మారి మళ్లీ ప్రబలకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని, ఇందులో భాగంగానే పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

**అధికారులు మరియు సిబ్బంది హాజరు**

ప్రభుత్వానికి అధికారం ఒక అలంకారం కాదని, ప్రజాసేవ అనే బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎమ్ అండ్ హెచ్ వో జె. ఇందుమతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రీతి అభిషా, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి బి. శరత్ బాబు, జిల్లా హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. నవీన్ కుమార్, రోటరీ క్లబ్ ప్రతినిధులు వై. పార్థ సారథి, కె. మధు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి పోస్టర్ ఆవిష్కరణ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాదులోని లోటస్‌పాండ్ నివాసంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మరియు ఇతర నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ చైర్మన్, దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి సారథ్యంలో ఈ పోస్టర్‌ను రూపొందించారు.

**జిల్లాలవారీగా జయంతి వేడుకలు**

ఈ సందర్భంగా వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ జూలై 8వ తేదీన స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో అత్యంత ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

**ఇడుపులపాయలో ప్రత్యేక కార్యక్రమం**

అదేవిధంగా ఇడుపులపాయలోని వైయస్ ఘాట్‌లో జరిగే జయంతి వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె కోరారు. పోస్టర్‌ను చక్కగా రూపొందించిన కైపు వెంకటకృష్ణారెడ్డిని ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

**కాంగ్రెస్ నాయకుల హర్షం**

వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు భాజపాపై నమ్మకముంది: నితిన్ నబీన్

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు భాజపాపై నమ్మకముందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. ఆ నమ్మకాన్ని పార్టీ బూత్ అధ్యక్షులు ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో భాజపా బూత్ అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ సహకారంతో భాగ్యనగరానికి విముక్తి కలిగింది. తెలంగాణ ఏర్పాటుకు భాజపా కూడా పోరాడింది. పార్లమెంట్‌లో సుష్మాస్వరాజ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం గళమెత్తారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. ఆ పార్టీపై వ్యతిరేకతతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదు. ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తోంది. తెలంగాణ అభివృద్ధి డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే సాధ్యం. కాంగ్రెస్‌ది భారతీయ ఆలోచన కాదు.. ఇటలీ ఆలోచన. 2028లో తెలంగాణలో భాజపా ప్రభుత్వం ఏర్పడుతుంది. నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాహసోపేతమైన నిర్ణయాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలి. వ్యక్తిగత విభేదాలను పక్కన పెట్టి సమన్వయంతో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పనిచేయాలి" అని నితిన్ నబీన్ దిశానిర్దేశం చేశారు.భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కలిసినా హైదరాబాద్ భాజపా అడ్డా అన్నారు. రానున్న ఎన్నికల్లో మూడు కార్పొరేషన్లనూ కైవసం చేసుకుంటామని చెప్పారు.

# బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో మాజీప్రధానిస్వర్గీయ పివిజయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ జూన్ 28 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

బహుభాషా కోవిదులు, భారత అభివృద్ధి ప్రదాత, భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి వి నరసింహారావు గారి జయంతి వేడుక భద్రాద్రి బ్రాహ్మల పురోహిత సంఘం వారు నిర్వహించారు. ముందుగా పి.వి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులురామావఝల. రవికుమార్ మాట్లాడుతూ భారతదేశం ఆర్థికంగా పలు ఇబ్బందులు పడుతున్న సమయంలో భారత ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పి.వి నరసింహారావుగారు అపర చాణిక్యునిగా వ్యవహరించి శ్రీ మన్మోహన్ సింగ్ ను ఆర్థిక మంత్రిగా ఎంపిక చేసి తన అమేయమేధా సంపత్తితో నూతన ఆర్థిక, పారిశ్రామిక విదేశాంగవిధానాలులో ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు



జరిపి భారతదేశాన్ని అగ్రరాజ్యాలతో పోటీ పడే విధంగా భారతదేశాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టే విధంగా తీర్చిదిద్ది, విదేశీ బ్యాంకులలో మూలుగుతున్న మన దేశ బంగారాన్ని కూడా విడిపించిన ఘనత ప్రధాని శ్రీ పి వి కే దక్కిందని, బొటా బొటి మెజార్టీతో కేవలం భారత అభివృద్ధి ధ్యేయంగా నిర్మోహమాటంగా బాధ్యతలు నిర్వర్తించి భారత గౌరవాన్ని త్రిగుణీకరించిన మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ పివి నరసింహారావు గారు భారత చరిత్రలో, ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతారని రవికుమార్ తెలిపారు. పదవి విరమణ పిదప దేశ అభివృద్ధికి కృషిచేసిన మాజీ ప్రధాని శ్రీ.పి.వి. పై అనేక అక్రమ కేసులు బనాయించినప్పటికీ, సత్యమేవ జయతే అనే విధంగా అక్రమ కేసుల నుండి కడిగిన ముత్యంలా ఉన్నత న్యాయస్థానాల తీర్పుతో తన నిజాయితీని నిరూపించుకున్న మహనీయుడు మాజీ ప్రధాని స్వర్గీయ పివి భారతరత్నగా అత్యున్నత గౌరవ పురస్కారం భారత రాష్ట్రపతి నుండి స్వీకరించారని శ్రీ పి వి సేవలను రామావఝు ప్రశంసించారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రామా వఝల. రంగనాయకుల గుట్ట, గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కలకోట. శ్రీనివాసాచార్యులు రాయప్రోలు. సత్యప్రసాద్ శర్మ, సిరిపురపు.అశోక్ కుమార్ శర్మ, మోటుపల్లి. వేణుగోపాలా చార్యులు, ఆర్.వి వీరభద్ర శర్మ, ఆర్ మహేష్, బుక్క పట్నం రామాచార్యు లు, ఆర్ నగేష్, శ్రీరాం పవన్, చిట్టి. వెంకటేశ్వర్లు, నరసింహ శాస్త్రి, కె.సాయి సూర్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీట్స్ బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది.

# చలో కొడంగల్ కార్ ర్యాలీకి ఎల్కతుర్తిలో శ్రీకారం

**ఎల్కతుర్తి జూన్ 28(జనసముద్రం)**

తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న చలో కొడంగల్ కార్ ర్యాలీని ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి నిమ్మల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిమ్మల మనోహర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 13 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం లభించలేదని అన్నారు. గత రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడంలో విఫలమైందని విమర్శించారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ప్రతి ఉద్యమకారుడికి రూ.25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం, బస్ పాస్, ట్రైన్ పాస్ ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా ఉద్యమకారుల సమస్యలపై నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని ఆయన



ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన కేకే కమిటీ కూడా కాలయాపన చేస్తోందని, ఇక ఆలస్యం చేయకుండా మూడు నెలల్లో ఉద్యమకారులను గుర్తించి ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు పుట్ట ప్రతాప్, కార్యదర్శి మత్రి అమరేందర్, ఉపాధ్యక్షుడు మేకల రాజయ్య, సహాయ కార్యదర్శి జూపాక శ్రీనివాస్, మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి కమలాబాయి, ఉపాధ్యక్షురాలు చదిరం రాధా, వత్రమ్మ, భాగ్యమ్మ, విజ్జమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు





**ఎల్కతుర్తి జూన్ 28(జనసముద్రం)**

ఆలస్యంగా కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎల్కతుర్తి గ్రామ మహిళలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొలాల్లో విత్తనాలు వేసినప్పటికీ వర్షాలు కురవకపోవడంతో పంటల భవిష్యత్తుపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని గ్రామ మహిళలు ఏకమై గ్రామ దేవతలపై జలాభిషేకం చేసి, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో మహిళలు ప్రత్యేక హారతులు ఇచ్చి గ్రామ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ త్వరలో మంచి వర్షాలు కురిసి రైతుల కష్టాలు తీరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య శేషు, ఉపసర్పంచ్ గుడిశాల రాజు, గొల్ల కురుమ పెద్దమనుషులు పిక్కల బిక్షపతి, దేవుని వెంకయ్య, శిలాచ్చి రవి, గడ్డం రవి, కోరే బిక్షపతితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి జిల్లా కలెక్టర్ అంకిత్

- **పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**జనసముద్రం న్యూస్ జూన్: 28 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**

ఉబ్బనపల్లి ప్రసాద్ ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా పాల్వంచ మండలం ఇందిరా నగర్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు

ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్ జిల్లాలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు



పూర్తిచేసినట్లు తెలిపారు ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు ఈ నెల 29 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయిస్తామని తెలిపారు ప్రయాణాల్లో ఉన్న కుటుంబాలు బస్ స్టాండ్లు రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అలాగే ఇటుక బట్టీలు వ్యవసాయ పనులు నిర్మాణ ప్రదేశాలు ఇతర పని ప్రదేశాల్లో ఉన్న చిన్నారులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు



చేసినట్లు తెలిపారు పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వైద్యులు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మూగజీవి ఆర్తనాదానికి వెంటనే స్పందించిన స్థానికులు, ఏ.ఐ.ఎం.ఐ.ఎం వార్డు కౌన్సిలర్ అలియా బేగం, టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ ముబీన్ ఆధ్వర్యంలో





**జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి 28జూన్ 2026:**

కాగజ్ నగర్ పట్టణం సర్ సిల్క్ కాలనీ వార్డు నెంబర్ 3లో హృదయాన్ని కదిలించే ఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు ఒక ఆవు కాలువలో జారిపడి తీవ్రంగా ఇబ్బందులు పడుతూ, బయటకు రాలేని స్థితిలో చిక్కుకుంది. ఆ మూగజీవి సహాయం కోసం చేసిన ఆర్తనాదాలు అక్కడి వాతావరణాన్ని ఉద్విగ్నంగా మార్చాయి. వెంటనే స్పందించిన స్థానికులు, విలువైన ప్రాణాన్ని కాపాడేందుకు ముందడుగు వేశారు. విషయం తెలుసుకున్న వెంటనే ఏ.ఐ.ఎం.ఐ.ఎం వార్డు కౌన్సిలర్ అలియా బేగం, టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ ముబీన్ ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఘటనాస్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించిన వెంటనే వారు స్థానికులతో కలిసి సహాయక చర్యలను ప్రారంభించి, రక్షణ పనులను సమర్థవంతంగా సమన్వయపరిచారు. ఎంతో క్లిష్టమైన పరిస్థితుల్లోనూ అపార శ్రమతో, టీమ్ వర్క్‌తో కాలువలో చిక్కుకున్న ఆవును సురక్షితంగా బయటకు తీసుకురావడంలో అందరూ విజయవంతమయ్యారు. ఈ రక్షణ చర్యల్లో అజయ్ సింగ్,నీతేష్ గుప్త, ఉజల ఖడవు, గోలు, రామలింగం, అలీం తదితరులు కీలక పాత్ర పోషించారు.

# రెండు పోలియో చుక్కలు జీవితానికి శ్రీరామరక్ష. యాగంటి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 28:**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లో ఆదివారం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ "పోలియో రహిత సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. గత ప్రభుత్వాలు తీసుకున్న ముందస్తు చర్యల ఫలితంగా గత 18 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ఇదే స్ఫూర్తిని కొనసాగిద్దాం అని అన్నారు.

తల్లిదండ్రులకు విజ్ఞప్తి: పుట్టిన 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా 2 పోలియో చుక్కలు వేయించాలి. 5 సంవత్సరాలు నిండే ముందు బూస్టర్ డోస్ వేయించి పిల్లల బంగారు



భవిష్యత్తుకు బాటలు వేయండి. రెండు చుక్కలు... జీవితానికి రక్ష" అని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా నారా చంద్రబాబునాయుడు భారీ ఎత్తున నిధులు ఆరోగ్యశ్రీ కేటాయించడం జరుగుతుందని ఆరోగ్య శ్రీ అందని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కూడా భారీ ఎత్తున నిధులు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా హెల్త్ సెంటర్లు మరియు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మరియు నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం భారీ ఎత్తున ఆరోగ్యశాఖ నిధులు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. ప్రజల కూడా మీ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైరస్ మరియు బ్యాక్టీరియాలు తరిమేయాలని ప్రజలను కోరారు.. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని ప్రతి ఒక్కరు గమనించాల్సిన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూనగర్ హెల్త్ క్లినిక్ డాక్టర్ గోలి ద్రాక్షయణ, మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, దుర్భాగుల ప్రసాద్ రావు, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శీను, చందు గౌడ్, పులుసు రఘు రెడ్డి,పిన్నంశెట్టి కృష్ణ,, యూనిట్ ఇన్చార్జి శంకర్ నాయక్ ఆధ ధ,ఏఎన్ఎం రాజకుమారి , అంగన్వాడీ, ఆశా వర్కర్లు కార్యకర్తలు, వార్డు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పేరుపాలెం బీచ్‌లో యువకుడు మృతి

**కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన యువకుడు గా గుర్తింపు**

**మొగల్తూరు జూన్ 28 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా**

పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌లో ఆదివారం విషాద ఘటన చోటుచేసుకుంది. కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన ఉమ్మా మహేశ్వరరావు (26) సముద్రంలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. అనంతరం స్థానికులు, మత్స్యకారులు చేసిన గాలింపు చర్యల్లో ఆయన మృతదేహాన్ని గుర్తించి ఒడ్డుకు తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడి



మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటన పేరుపాలెం బీచ్‌కు వచ్చిన పర్యాటకులను కూడా కలచివేసింది. సముద్రంలో స్నానం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# విద్యతోనే మాదిగ జాతి పురోగతి:యువత చదువుతో ఉన్నత శిఖరాలకు చేరాలి

- **చింతలపల్లిలో ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమం**

**ఎల్కతుర్తి జూన్ 28(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో "గో టు విలేజ్" కార్యక్రమంలో భాగంగా మాదిగ యువతతో చైతన్య సమావేశం నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, మండల ఇన్‌చార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ ముఖ్య అతిథులుగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించిన ఎస్సీ వర్గీకరణ ద్వారా వచ్చిన అవకాశాలను ప్రతి మాదిగ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా విద్యే శక్తివంతమైన ఆయుధమని పేర్కొంటూ, ఉన్నత విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చన్నారు. గ్రామాల్లో ఒక్క విద్యార్థి కూడా చదువు మానకుండా తల్లిదండ్రులు, యువత ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎస్సీ వర్గీకరణలో లభించిన 9 శాతం రిజర్వేషన్‌ను ఉపయోగించుకుని పోటీ పరీక్షల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అలాగే జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండూ చుక్కలు జీవితానికి రక్ష

- **పోలియో రహిత సమాజం కూటమి లక్ష్యం**
- **మార్కెట్ యార్డ్ చేర్మెన్ షఫీ నాయక్**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 28**

లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రం జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ మాట్లాడుతూ పల్స్ పోలియో రెండు చుక్కలు జీవితానికి రక్ష. పోలియో రహిత సమాజం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు ఐదు సంవత్సరాల లోపు కలిగిన ప్రతి ఒక్క పిల్లలు రాకుండా ముందు జాగ్రత్తగా వేయించాలని ఇది మనందరి బాధ్యత అని



తెలియజేశారు

లక్కిరెడ్డిపల్లి మండల వ్యాప్తంగా 48 బూతులలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించినట్లు దేవలంపల్లి వైద్యాధికారిని డాక్టర్ నజియా మెహతాబ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూతుకు నలుగురు సిబ్బంది చొప్పున మొత్తం 48 బూతులలో 192 మంది సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు సున్నా నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 3168 మందికి పోలియో



చుక్కలు వేయాలన్నారు. ఉదయం నుంచి ఆయా బూతుల్లో కార్యక్రమం ప్రారంభించామన్నారు.

ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ షఫీ నాయక్, మార్కెట్ చైర్మన్, హాస్పిటల్ కమిటీ సభ్యుడు వెంకటరాం రాజు, తెలుగు యువత మండల అధ్యక్షుడు పక్కిరయ్య , షేక్ అహ్మద్ అలీ, మల్లి , మల్లినాయుడు, వీర భద్రాయనాయుడు,చిన్నప్ప. తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ అప్డేట్స్

**నెల్లూరు, జూన్ 28 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



రొట్టెల పండుగలో మూడో రోజు భక్తులతో కిక్కిరిసిన దర్గా ప్రాంగణంతెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ మొదలైన రాష్ట్రాలు, సుదూర ప్రాంతాల నుంచి భారీగా విచ్చేసిన భక్తులు మెయిన్ గేట్ దాటి బయట రోడ్డు వరకు క్యూ లైన్లలో కొనసాగుతున్న భక్తుల రద్దీ స్వర్ణాల చెరువు 9 ఘాట్ల వద్ద కిక్కిరిసిన భక్తులుఉద్యోగం, వివాహం, సంతాన రొట్టెలకు డిమాండ్ దర్గాలో విస్తృతమైన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్న భక్తులుపోలీస్ కమాండ్ కంట్రోల్ సేవలు అమోఘం,24 గంటలూ మైక్ అనౌన్స్మెంట్ ద్వారా తప్పిపోయిన వారిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు24 గంటలు శ్రమిస్తూ, దర్గాను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులు

## కులాలకు అతీతంగా, మతసామరస్యాన్నీ తెలిపే గొప్ప పుణ్యక్షేత్రం బారా షహీద్ దర్గా అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు, జూన్ 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆదివారం పవిత్ర బారా షహీద్ దర్గాని వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో మాజీమంత్రి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కలిసి దర్శించారు. అనంతరం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్న అనంతరం రాష్ట్రం విడిపోయిన నాటి నుండి రాష్ట్రం అన్ని విధాలా బాగుపడాలని, అభివృద్ధి చెందాలని ఆ అల్లాను కోరుకున్నట్లు శాసనసభ్యులు తెలిపారు. 2014 ముందు దర్గాను దర్శించిన వారు రొట్టెల పండగ సందర్భంగా నాలుగు లక్షలు ఉండేవారని నేడు 18 లక్షలకు చేరుకునిందని ఆయన తెలిపారు. కారణం కేవలం మౌలిక వసతులు కల్పనతో పాటు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ , స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కృషి ఎంత ఉన్నదని ఆయన తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తతో వ్యవహరించి సరైన వసతులు కల్పించారని తెలిపారు. రోడ్లు ఉంచడంతోపాటు భక్తులకు అనుగుణంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం





త్రాగునీటి వసతి అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచారన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కృషితో కసుమూరు దర్గా వద్ద నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది అన్నారు. పారాషహీద్ దర్గా నెల్లూరులో ఉండడం నెల్లూరు వాసుల కు ఎంతో గర్వకారణమని అదేవిధంగా పవిత్ర పుణ్యక్షేత్రం అని ఆయన కొనియాడారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పారషహీద్ దర్గాలో భక్తులకు మరిన్ని వసతులు కల్పించనున్నామని, ఇప్పుడు జరిగిన సంఘటనలు ఏమైనా ఉంటే వాటిపై విశదీకరించి రానున్న రోజుల్లో వాటిని తిరిగి జరగనీయకుండా చూసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దర్గా ప్రాంగణం చాలా చిన్నదిగా ఉన్నదని, దానిని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాత్రి జరిగిన గంధమహోత్సవం కార్యక్రమంలో లక్షల మంది పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. భక్తుల తాకిడి ఎక్కువ ఉన్నప్పటికీ పోలీసులు అప్రమత్తతతో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని అంతేకాకుండా తప్పి పోయిన వారిని వారి సంబంధీకులకు సాంకేతికతను ఉపయోగించి అప్పజెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా చైర్మన్ మునీర్ అహ్మద్, వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచక్ర లో అనధికారిక లాక్‌డౌన్ కలకలం -- రోడ్డున పడిన 400 కుటుంబాలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, జూన్ 28;**

కారంపూడి మండల పరిధిలోని శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం ముందస్తు సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేస్తూ కార్మికులను బయటకు వెళ్లిపోవాలని ఆదేశించిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామంతో సుమారు 400 కుటుంబాలు ఉపాధి కోల్పోయి తీవ్ర అనిశ్చితిలోకి వెళ్లిపోయాయి. కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం, యాజమాన్యం ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఒక్కసారిగా పరిశ్రమను మూసివేస్తున్నట్లు ప్రకటించిందని, వెంటనే వసతి గృహాలు ఖాళీ చేసి బయటకు వెళ్లాలని చెప్పిందని ఆరోపిస్తున్నారు. వచ్చే నెల నాలుగో తేదీ నుండి క్వార్టర్స్ లోని గృహాలకు అవసరమైన కరెంటును సైతం నిలిపివేస్తామని హెచ్చరించారని కార్మికులు వాపోయారు. దీంతో తమ కుటుంబాల భవిష్యత్తు, పిల్లల చదువులు, జీవనోపాధిపై తీవ్ర ఆందోళన నెలకొందని వారు తెలిపారు. ఏళ్ల తరబడి సంస్థలో






పనిచేస్తున్న తమకు కనీసం ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడం, చట్టబద్ధమైన నోటీసు ఇవ్వడం లేదా తగిన పరిహారం అందించడం వంటి చర్యలు తీసుకోకుండా ఈ నిర్ణయం తీసుకోవడం అన్యాయమని కార్మికులు వాపోతున్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకుని శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యంతో చర్చలు జరపాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పరిశ్రమ మూసివేత అనివార్యమైతే కూడా కార్మికుల హక్కులకు భంగం కలగకుండా చట్టపరమైన నిబంధనల ప్రకారం నోటీసులు, బకాయిల చెల్లింపు, పరిహారం, ప్రత్యామ్నాయ ఉపాధి వంటి అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని వారు కోరుతున్నారు.

ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్ ప్రకారం, పరిశ్రమను మూసివేయడానికి ఒక నెల లేదా మూడు నెలల నోటీసు ఇవ్వాలి, కానీ యాజమాన్యం ఆ చట్టాలను పాటించలేదు. కార్మిక సంఘాలు, ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేసి, కార్మికుల హక్కులను రక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ రొట్టెను అందుకోవడం జరిగిందని నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు, జూన్ 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆదివారం స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటరెడ్డి సుజిత తమ్ముడు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి తో కలిసి స్వర్ణాల చెరువులో రొట్టెలు వదిలిన అనంతరం బారాషహీద్ దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తమ్ముడు కోటశీ రెడ్డి గిరిధర్ రెడ్డి శాసనసభ్యులుగా కావాలని ఆకాంక్షిస్తూ తొలిరొట్టె అందుకోవడం జరిగిందని, రెండవ రొట్టె రాష్ట్ర అభివృద్ధి కాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధిపై దిశగా నడిచే విధంగా ఉంచాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలని ఆకాంక్షిస్తూ మూడవ రొట్టె అందుకోవడం జరిగింది అన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చి





రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తాను గత రెండు కార్యాలుగా శాసనసభ్యులుగా ఉండడం జరిగిందని 12వ సారి బారా షహీద్ దర్గా రొట్టెల పండగలో పాల్గొనడం జరిగింది అన్నారు. పవిత్ర దర్గా తన నియోజకవర్గ పరిధిలో ఉండడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. బారాసాహి దర్గాను దర్శించుకోవడం అనేది కుటుంబ పరంగా వస్తున్న ఒక సెంటిమెంట్ గా ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలవ్యవధిలో నియోజకవర్గ పరిధిలో సుమారు 700 కోట్ల రూపాయల మేర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని కొన్ని పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నాయని ఆయన తెలిపారు. రానున్న కాలంలో దర్గా మరింత అభివృద్ధి చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్‌ను ప్రారంభం

**●రైతులకు మరింత వేగంగా ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**నెల్లూరు, జూన్ 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

వింజమూరు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, వింజమూరు ప్రాంత ప్రజలు, ముఖ్యంగా రైతుల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్ ఏర్పాటు



చేయడం ఎంతో శుభపరిణామమని పేర్కొన్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నప్పుడుఎమ మరమ్మతుల కోసం దూర ప్రాంతాలకు తరలించాల్సి రావడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఇప్పుడు స్థానికంగానే మరమ్మతులు వేగవంతంగా పూర్తవడంతో వ్యవసాయ పనులకు అంతరాయం కలగకుండా ఉంటుందని తెలిపారు.

ఈ రిపేర్ సెంటర్ ద్వారా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను త్వరితగతిన మరమ్మతు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావడం సాధ్యమవుతుందని, ఫలితంగా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని ఆయన వెల్లడించారు. రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ కేంద్రాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. వింజమూరు మండల ప్రజలకు, ముఖ్యంగా అన్నదాతలకు ఈ కేంద్రం ఒక వరంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## తూర్పు యడవల్లిలో ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి 23వ బ్రహ్మోత్సవాలు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము దత్తత దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో త్రయోవింశతి 23వ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరగనున్నాయి. శ్రీశ్రీశ్రీ త్రిదణ్డి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి దివ్య మంగళాశాసనములతో, ఈ నెల 29వ తేదీ నుండి జూలై 4వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు తెలిపారు.

**ఉత్సవాలు.**



**తూర్పు యడవల్లి శ్రీ సీత రామచంద్ర స్వామి వారి ఆలయం.**

జూన్ 29: ఉత్సవారంభ స్నపనం, అలంకారం, అంకురారోపణ తదితర కార్యక్రమాలు.

జూన్ 30: ధ్వజారోహణంతో ప్రారంభమై, గజవాహన సేవ మరియు ప్రత్యేక పూజలు.

జూలై 1: నిత్యహవనం, వాహన తిరువీధి ఉత్సవం.

జూలై 2: స్వామివారి ఎదురుకోలు ఉత్సవం. సాయంత్రం 6 గంటలకు అత్యంత వైభవంగా స్వామివారి కళ్యాణోత్సవం, అనంతరం హనుమత్ వాహనసేవ, గ్రామోత్సవం.

జూలై 3: నిత్యహవనం, అశ్వవాహనసేవ.

జూలై 4: మహాపూర్ణాహుతి, చక్రతీర్థోత్సవం, శ్రీ పుష్పయాగం, ధ్వజావరోహణ మరియు ఉత్సవ పరిసమాప్తి.

అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఈ పుణ్యక్షేత్రంలో జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులందరూ విచ్చేసి, శ్రీ సీతారామచంద్రస్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరారు.

## జంతు జనన నియంత్రణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి,





**●జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 28, 2026:**

జంతు జనన నియంత్రణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆండాళమ్మ కాలనీలో గల జంతు జనన నియంత్రణ కేంద్రం, డంపింగ్ యార్డును సహాయ మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ వీధి కుక్కల జనన నియంత్రణ శస్త్రచికిత్సలు, జంతువుల సంరక్షణ, పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జనన నియంత్రణ కేంద్రంలో నాణ్యమైన సేవలు అందిస్తూ జంతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. డంపింగ్ యార్డును సందర్శించి ఘన వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత చర్యలను పరిశీలించి వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని, పరిసరాలలో కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కాసిపేట మండలం సోమగూడెం, లంబాడితండా-కె గ్రామపంచాయతీలలో తహసీల్దార్ సునీల్, ఎంపీఓ సఫ్దర్, సంబంధిత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి అభివృద్ధి పనులను పరిశీలించారు. 0-5 సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా విస్తృత అవగాహన కల్పించాలని, ఏ చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న నూతన గ్రామపంచాయతీ భవనం, గ్రామపంచాయతీ నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, నర్సరీలో మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పల్లె ప్రకృతి వనాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. సోమగూడెం గ్రామపంచాయతీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో నిబంధనలకు అనుగుణంగా ధృవీకరిస్తూ పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.

నెన్నెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిశీలించి సిబ్బంది, వైద్య సేవలు పొందుతున్న రోగుల వివరాలు వైద్యాధికారి లక్ష్మణ్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. వివో భవనాలు, గ్రామపంచాయతీ భవనాల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

భీమారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ లతో కలిసి సందర్శించి పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. గ్రామపంచాయతీలో వనమహోత్సవ నిర్వహణకు మొక్కలను సిద్ధం చేయాలని, పంచాయతీలోని ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం ప్రతిపాదనలు, భువన్ క్యాప్చర్ పరిశీలించారు. భీమారం గ్రామ పంచాయతీలోని బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వివరాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభకు రైతులందరూ హాజరవ్వాలి -- బీపీ

**ఖమ్మం, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆదివారం, జూన్ 28:**

కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ మాట్లాడుతూ, జూన్ 30న ఖమ్మం జిల్లా చింతకానిలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో నిర్వహించే రైతు ఆశీర్వాద సభకు రైతులందరూ భారీ సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. “అన్నదాతల ఆశీర్వాదాలే మా ప్రభుత్వానికి బలం. బిఆర్ఎస్ పాలనలో రైతులు మోసపోయారు. మా ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ విస్తరణ వంటి పథకాలను క్రమంగా అమలు చేస్తోంది.” అని బీపీ నాయక్ అన్నారు. బిఆర్ఎస్ నాయకుల విమర్శలను ఖండిస్తూ, “వారు రైతుల పేరుతో రాజకీయాలు చేస్తున్నారు.” అని స్పష్టం చేశారు. ఈ సభలో రైతుల సమస్యలు నేరుగా విని పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత:**

రైతు భరోసాను సక్రమంగా అమలు చేస్తున్నాం.

రుణమాఫీ ప్రక్రియ వేగవంతం చేశాం.

పంటలకు సబ్సిడీలు, బీమా విస్తరించాం.



రైతు సంక్షేమానికి కొత్త కార్యక్రమాలు ప్రారంభించాం. ఇది మా మొదటి అడుగులు మాత్రమే. మీ ఆశీర్వాదాలతో మరింత బలంగా ముందుకు వెళ్తాం అని బీపీ నాయక్ అన్నారు.

70-73 లక్షల రైతులు,1.50 కోట్ల ఎకరాలు కవర్, ఎకరానికి ?6,000 (సీజన్‌కి) సంవత్సరానికి ?12,000, ప్రతి రైతు ఖాతాలో నేరుగా డబ్బు జమ! రైతు భరోసా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన మైలురాయి అని, కాంగ్రెస్ మార్క్ పాలనా అని తెలిపారు.

## జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 28,2026:**

జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో టీకా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో నివారణకు రెండు చుక్కల పోలియో మందు అందించి, మొత్తం 97.5% లక్ష్యాన్ని విజయవంతంగా సాధించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జైపూర్ వైద్యాధికారి డాక్టర్ ముస్తఫా, ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా పనిచేశారు. పీహెచ్‌సీ, ఉపకేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బూత్‌లు మరియు ఇంటింటికీ వెళ్లే బృందాల ద్వారా అర్హులైన పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.

ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ డాక్టర్ ముస్తఫా, జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 97.5% మంది అర్హులైన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. మిగిలిన పిల్లలకు కూడా ప్రత్యేక మొబైల్, ఇంటింటి బృందాల ద్వారా టీకాలు అందించి 100% లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి” అని తెలిపారు.

ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించిన తల్లిదండ్రులకు వైద్యాధికారి డాక్టర్ ముస్తఫా, వంశీకృష్ణ, కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ వెరిఫికేషన్ లో టీడీపీ పాల్గొన్న టీడీపీ నాయకులు

**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 28**



మంత్రిమండపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు కుర్నూతల గ్రామపంచాయతీలోని సర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి జరిగే సర్ ఓటర్ వెరిఫికేషన్ లోవారి వారి ఓటును నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అమర్నాథరెడ్డి, టిడిపి నాయకులు టీడీపీ నాయకులుఓబుల్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు

# మతసామరస్యానికి, భక్తుల ప్రగాఢ విశ్వాసానికి ప్రతీక రొట్టెల పండుగ

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాం
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- కుటుంబ సమేతంగా రొట్టెను స్వీకరించిన కలెక్టర్ దంపతులు

**నెల్లూరు, జూన్ 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కుటుంబ సమేతంగా దర్గాను సందర్శించారు. అనంతరం స్వర్ణాల చెరువు ఘాట్ వద్ద భక్తులతో మమేకమై సాంప్రదాయబద్ధంగా రొట్టెను స్వీకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ, రొట్టెల పండుగ మతసామరస్యానికి, భక్తుల ప్రగాఢ విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు విచ్చేసే ఈ ఆధ్యాత్మిక వేడుకను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో విస్తృత



ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు తదితర అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి నారాయణ ప్రత్యేక చొరవతో భక్తుల భద్రత కోసం నాలుగు ప్రత్యేక డ్రోన్లను 24గంటలు విజువల్స్ పరిశీలించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా పోలీసు శాఖ, నగరపాలక సంస్థ, రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ అజిత, మున్సిపల్ కమిషనర్ నందన్ ప్రతిరోజు దర్గా ప్రాంతంలో పర్యటిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. భక్తుల



రద్దీకి అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టామని, జిల్లా యంత్రాంగం కల్పించిన సౌకర్యాల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు. రొట్టెల పండుగ ముగిసే వరకు అప్రమత్తంగా పనిచేస్తూ భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

# డిఆర్ఓ మరియు జిల్లా అదనపు మెజిస్ట్రేట్ కె.అద్దయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి...

- ఘనంగా సత్కరించిన
- డివిఎంసి మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్,చింతపల్లి లాజర్ బాబు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూన్ 28;**

పల్నాడు జిల్లా నరసరావుపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ లోని డిఆర్ఓ కార్యాలయం నందు శనివారం జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్వో) కె.అద్ధయ్యా ను పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, చింతపల్లి లాజర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ పల్నాడు జిల్లాలోని, జస్టిస్ పుల్లయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, ప్రతినెల చివరి రోజున దళితవాడలో పౌర హక్కుల దినోత్సవాన్ని సక్రమంగా నిర్వహించేలా





చూడాలని, భూ సమస్యలు ఇండ్ల స్థలాల సమస్యలు పరిష్కరించేలా చూడాలని, పల్నాడు జిల్లా జస్ట్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ నూతన కమిటీ ఏర్పాటై పది నెలలు గడుస్తున్న మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరగవలసి జబఅఝుస్త్రఝు సోషల్ వెల్ఫేర్ డిడి ఇంతవరకు సమావేశం ఏర్పాటు చేయలేదని వెంటనే సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేయించేలా చూడాలని,ఎస్సీ ఎస్టీల పై ,మహిళలపై , చిన్నారులపై జరిగే దాడులను అత్యాచారాలను అరికట్టేలా చూడాలని, ఎస్సీ ఎస్టీలపై దాడులు తరిగినప్పుడు బాధితులు రిపోర్టు ఇచ్చిన వెంటనే పోలీస్ వారు కేసులు కట్టడం లేదని కేసులు కట్టేలా చూడాలని, ఎస్సీ ఎస్టీ కేసులలో సకాలంలో పోలీసు వారు చార్జిషీట్ వేయడం లేదని సకాలంలో చార్జిసీట్ వేసేలా చూడాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితుడి పై పోలీస్ వారు కౌంటర్ కేసులు పెడుతున్నారని అలా జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తూ పలు సమస్యలను, డిఆర్ఓ దృష్టికి తీసుకువెళ్లగా డిఆర్ఓ సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

డిఆర్ఓను కలిసిన అభినందనలు తెలియజేసిన వారిలో పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, దళిత ప్రజా ఫ్రంట్ వ్యవస్థాపకులు,పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ (బాండెడ్ లేబర్),

# మానవతా ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 28**

ఆదివారం స్థానిక నలంద హై స్కూల్ నందు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి (మధురై అరవింద కంటి ఆసుపత్రి శాఖ) వారి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు. ఈ శిబిరానికి లక్కిరెడ్డిపల్లి మండల చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేసుకున్నారు. దాదాపు 143 మంది కంటి పరీక్షలు జరిగినాయి. కొంతమందికి మందులు కంటి అద్దాలు కూడా అందజేసినారు. 34 మంది కంటి ఆపరేషన్ కు అర్హులైనారు. కంటి ఆపరేషన్ కు అర్హులైన వారిని బుధవారం అనగా 01.07.2026 న మధ్యాహ్నం రెండు గంటలకు నలంద హై స్కూల్ దగ్గరికి వచ్చినచో ఆసుపత్రి సిబ్బంది వారికి బస్సు ఏర్పాటు చేసి తిరుపతి అరవింద ఆసుపత్రికి తీసుకువెళ్లెదరు. వారికి 02.06.2026 తేదీ న ఉదయం ఆపరేషన్ జరుపబడును. తిరిగి వారిని మూడవ తేదీ మధ్యాహ్నం నలంద హై స్కూల్ కు వారి బస్ లోనే



లక్కిరెడ్డిపల్లికి చేర్చబడును. అని నిర్వాహకులు తెలియజేసారు

నలంద హై స్కూల్ లో జరుగుతున్నటువంటి కంటి వైద్య శిబిరం ను మాతాంగా పీఠాధిపతి ఆది శ్రీ రవి శంకర



స్వామీజీ సందర్శించారు. వైద్య శిబిరం అనంతరం ఆసుపత్రి సిబ్బంది మొత్తానికి పీఠాధిపతి స్వాముల వారు భోజనం ఏర్పాట్లు చేయడమైనది.

ఈ కార్యక్రమంలో చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం, అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు పకీరయ్య , కన్వీనర్ శివయ్య , కోశాధికారి రవిశంకర్, జిల్లా మెంబర్ మనోహర్ రెడ్డి, మానవతా సభ్యులు శ్రీనివాసులు, సాయి చరణ్, మరియు డాక్టర్ శ్రేయ వారి బృందం గౌరీ శంకర్, ఎల్లప్ప ఆసుపత్రి సిబ్బంది మరియు లక్కిరెడ్డిపల్లె ప్రజలు పాల్గొన్నారు

# ఆగివున్న లారీని ఢీ కొన్న తూఫాన్ వాహనం

- మాచర్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- ఒకే కుటుంబం లో 4గురు మృతి, 6 మందికి గాయాలు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్, జూన్ 28;**

మాచర్ల పట్టణానికి కూతవేటు దూరంలోని శ్రీశైలం రహదారి లో గల అటవీశాఖ నగరవనం వద్ద తెల్లవారుజామున 3గం.ల సమయం లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లో నలుగురు అక్కడికక్కడే మరణించగా, ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి కనిగిరి వైపు వెళుతున్న తుఫాన్ వాహనం నగరవనం వద్ద ఆగిఉన్న లారీ ని వెనుకవైపు నుంచి ఢీకొన్నది. హైదరాబాద్ లో నివాసం ఉంటున్న కదిరి వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి 11మంది కనిగిరి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపల్లె గ్రామంలో చనిపోయిన బంధువు ఇంటికి కర్మకాండ లకు తుఫాన్ వాహనం లో బయలుదేరారు. తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటనా స్థలంలోనే భార్యాభర్తలు కదిరి వెంకటేశ్వర్లు, కదిరి శారద, వారి బంధువులైన పిడుగు సత్యనారాయణ, పోతంశెట్టి నాగలక్ష్మి లు మరణించారు. గాయాలపాలైన ఆరుగురిని 108 వాహనం ద్వారా మాచర్ల ప్రభుత్వాసుపత్రి కి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవటమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు నిర్ధారించారు.

# మదనపల్లె బైపాస్ రోడ్డులో నెల ట్యాంకర్ ను చెట్టును ఢీ కొట్టి బోల్తాపడ్డ అరుణాచలం భక్తుల కారు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 28:-**





అనంతపురం జిల్లా నుంచి అరుణాచలం వెళుతున్న భక్తుల కారు ఆదివారం మదనపల్లె బైపాస్ రోడ్డులో బోల్తాపడింది. ఈ ఘటనలో మొదట అదుపుతప్పి కారు నీళ్లట్యాంకర్, చెట్టును ఢీకొట్టి అనంతరం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అనంతపురం జిల్లా ధర్మవరంకు చెందిన భక్తులు ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఎవరికి ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో తృటిలో తప్పిన పెను ప్రమాదం తప్పిందని తాలూకా పోలీసులు, స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# పల్లెల్లో కరెంటు కోతలు చిన్నారులు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

- రాత్రి 12:00గం.విద్యుత్ సరఫరా నిలిపివేత ప్రజల ఆగ్రహం
- ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక మండలాల్లో కరెంటు కట్

**నెల్లూరు, జూన్ 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా ఆత్మకూరు గ్రామీణ ప్రాంతాల్లో తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత రెండు రోజులుగా రాత్రి 10:15 విద్యుత్ సరఫరా నిలిచి పోయి,తెల్లవారు జామున కరెంటు ఇచ్చారు. ఆదివారం 12 గంటలకు వెళ్లి ఎప్పుడు వస్తుందొ అని గ్రామస్తులు చెబుతున్నారు.వేసవి వేడి కారణంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ లేకపోవడంతో విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, నిద్ర కూడా లేక ప్రజలు అల్లాడుతున్న పరిస్థితి నెలకొంది.ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, గ్రామాల్లో నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యుత్ కోతలను నివారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. 24/7 గంటలు పనిచేయాలసిన విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్ లు నాట్ రీచబుల్, స్విచ్ ఆఫ్ అని రావడంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కరెంటు కోతలపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుకుంటున్నారు.

# మాచర్లలో ప్రైవేట్ స్కూళ్ల దందా.. త్వరలో జిల్లాకలెక్టర్ ను కలవనున్న తల్లిదండ్రులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణం, జూన్ 28;**

మాచర్ల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అడ్డగోలు ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో సాగిస్తున్న దోపిడీ పై వారు సమరశంఖం పూరించారు. ఈ వ్యవహారం పై పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కు ఫిర్యాదు చేసేందుకు తల్లిదండ్రులు రహస్యంగా సమావేశమై ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

## దోపిడీకి నిలయాలు..

ప్రైవేట్ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. పాఠశాల ఆవరణలో కనీస సౌకర్యాలు లేకపోయినా, ఫీజుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా పుస్తకాలు, యూనిఫాంలను మార్కెట్ ధర కంటే ఎంతో ఎక్కువ రేట్లకు అమ్ముతూ తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## భద్రత గాలికి..

ప్రధానంగా పాఠశాలల భవన నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలను యాజమాన్యాలు గాలికి వదిలేశాయి. విద్యార్థులకు కనీసం ఆట స్థలాలు కూడా లేని దుస్థితి నెలకొంది. అత్యవసర సమయంలో అగ్నిమాపక వాహనం పాఠశాల చుట్టూ తిరగడానికి కూడా స్థలం లేని విధంగా




ఇరుకైన భవనాల్లో పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే విద్యార్థుల ప్రాణాలకు రక్షణ ఎక్కడని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## మంత్రి ఆదేశాలు బేఖాతరు..

పాఠశాలల బయట ఫీజుల వివరాలతో కూడిన బోర్డులను ప్రదర్శించాలని ఇటీవల మంత్రి లోకేశ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే, మాచర్లలోని ప్రైవేట్ యాజమాన్యాలు ఈ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు కనీసం ఫీజుల పట్టికను కూడా ప్రదర్శించకపోవడంపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం, ఈ సమస్యను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తల్లిదండ్రుల అసోసియేషన్ సిద్ధమవుతున్నట్లు పట్టణంలో జోరుగా చర్చ సాగుతోంది. తక్షణమే అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల ఆగడాలను అరికట్టాలని వారు కోరుతున్నారు.

# రెండు పోలియో చుక్కలు జీవితానికి శ్రీరామరక్ష, యాగంటి





**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూన్ 28**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు పాల్గొన్నారు...ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ "పోలియో రహిత సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.గత ప్రభుత్వాలు తీసుకున్న ముందస్తు చర్యల ఫలితంగా గత 18 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ఇదే స్ఫూర్తిని కొనసాగిద్దాం అని అన్నారు..తల్లిదండ్రులకు విజ్ఞప్తి: పుట్టిన 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా 2 పోలియో చుక్కలు వేయించాలి. 5 సంవత్సరాలు నిండే ముందు బూస్టర్ డోస్ వేయించి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి. లిరెండు చుక్కలు జీవితానికి రక్షలిఅని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా నారా చంద్రబాబునాయుడు భారీ ఎత్తున నిధులు ఆరోగ్యశ్రీ కేటాయించడం జరుగుతుందని ఆరోగ్య శ్రీ అందని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కూడా భారీ ఎత్తున నిధులు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా హెల్త్ సెంటర్లు మరియు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మరియు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం భారీ ఎత్తున ఆరోగ్యశాఖ నిధులు కేటాయించడం జరిగిందని వెల్లడించారు..ప్రజల కూడా మీ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైరస్ మరియు బ్యాక్టీరియాలు తరిమేయాలని ప్రజలను కోరారు.. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని ప్రతి ఒక్కరు గమనించాల్సిన విషయం అని తెలిపారు..

ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ హెల్త్ క్లినిక్ డాక్టర్ గోలి ద్రాక్షయణ , మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కె. దుర్గారావు ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్ది గడుపు వెంకటరామిరెడ్డి , దుర్భాగుల ప్రసాద్ రావు, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శీను, చందు గౌడ్, పులుసు రఘు రెడ్డి,పిన్నంశెట్టి కృష్ణ,యూనిట్ ఇన్చార్జి శంకర్ నాయక్ ,ఏఎన్ఎం రాజకుమారి , అంగన్వాడీ, ఆశా వర్కర్లు కార్యకర్తలు, వార్డు టీడీపీ నాయకులు పాల్గొన్నారు...

# ఆదివారం మూడవరోజు రొట్టెల పండగ సందర్భంగా ఉదయం నుండి బారులు తీరిన జనం.

**నెల్లూరు, జూన్ 28, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రధాన గేటు నుండి దర్గా వరకు క్యూలైన్లో వేచి ఉన్న భక్తులుస్వర్ణాల చెరువులో తమ కోరికలు తీర్చుకునే విధంగా పరస్పరం రొట్టెలను మార్చుకుంటున్న భక్తులు. ఇసుక వేస్తే రాలనంత జనం కిక్కిరిసిన దర్గా ప్రాంగణం. భక్తుల రక్షణార్థం తప్పిపోయిన వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతరం పబ్లిక్ అనౌన్స్ సిస్టం ద్వారా అనౌన్స్ చేస్తున్న పోలీసు శాఖ. తప్పిపోయిన వారిని సంబంధిత వారికి అప్పగిస్తున్న సిబ్బంది. నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టిన మున్సిపల్ శాఖ సిబ్బంది ఎక్కడికక్కడ చెత్తను తొలగిస్తూ భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం నిరంతర పర్యవేక్షణలో పెద్దమ్మ చికిత్స కేంద్రాన్ని నిర్వహిస్తున్న ప్రజా ఆరోగ్య శాఖ.





# భూ కబ్జాదారుడు అనుచరులు నుంచి ప్రాణహాని ఉంది







**పడవల సూర్యనారాయణ ఆరోపణ**

**మొగల్తూరు జూన్ 28 జనసముద్రం**

మొగల్తూరు మండలం కొత్తాట గ్రామంలో భూ కబ్జాలకు మొటిపల్లి రాంబాస్కరరావు మరియు ఆయన అనుచరులు పాల్పడుతున్నారని గ్రామానికి చెందిన పడవల సూర్యనారాయణ ఆరోపించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తన పూర్వీకుల నుంచి సంక్రమించిన 30 సెంట్లు భూమి ని అందులో గల ఇంటిని భూములను అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మోటుపల్లి రాం భాస్కరరావు ఆధ్వర్యంలో మోటుపల్లి కృష్ణ, మోటుపల్లి రంగారావు, మోటుపల్లి ధర్మారావు, జేమ్స్ 10 మంది ఎస్సీ కులానికి చెందిన మహిళలను ఐదుగురు పురుషులను తీసుకొచ్చి ఎస్సీ ఎస్టీ కేసులు పెడతాను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. జెసిబి సహాయంతో తన ఇంటిని కూల్చే ప్రయత్నం చేశారని చుట్టూ ఉన్న ఫినిషింగ్ ను పూర్తిగా ధ్వంసం చేశారని తమ వద్ద ఉన్న మూడు సెల్ ఫోన్లు దుండగులు లాక్కెళ్ళిపోయారని పడవల సూర్యనారాయణ ఆరోపించారు. ఈ స్థలంపై 2020 నుంచి కోర్టులో కేసు నడుస్తుందని కోర్ట్ యొక్క రూల్స్ కు విరుద్ధంగా భూకబ్జాదారులు చేపట్టిన చర్యలు ముమ్మాటికి రూల్స్ కు విరుద్ధంగా ఉన్నాయని వాళ్ళకి సహకరించిన పదిమంది పై కూడా మొగల్తూరు పోలీసు వారు కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు. భూ రికార్డులను పరిశీలించి, సంబంధిత అధికారులు వెంటనే దర్యాప్తు చేపట్టి అక్రమ కబ్జాలను అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సహకార రంగంలో ఆదర్శంగా శ్రీ రామలింగేశ్వర' సమితి

- 14వ వార్షికోత్సవ మహాసభ ఘనంగా నిర్వహణ
- సమితి అధ్యక్షులు గుంటుక జగన్మోహన్ రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశం
- హాజరైన సమితి సభ్యులు, నిర్వాహకులు





షాద్ నగర్ పట్టణంలోని స్థానిక ఏబీ కన్వెన్షన్ హాల్‌లో శ్రీ రామలింగేశ్వర పరస్పర సహాయక సహకార సంఘాల సమితి 14వ వార్షికోత్సవ మహాసభ ఘనంగా జరిగింది. సమితి అధ్యక్షులు గుంటుక జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సహకార రంగ నిపుణులు, ప్రముఖులు, సహకార భారతి తెలంగాణ ప్రాంత అధ్యక్షులు యెక్కటి ఉపేందర్ రెడ్డి, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యనిర్వాహకులు కాచం రమేష్, ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేటర్ నివేదిత, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాగిళ్ళ కుమారస్వామి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. సమితి పరిధిలోని 51 సభ్య సంఘాల ద్వారా సుమారు 12 వేల మంది సభ్యులకు మెరుగైన ఆర్థిక సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రూ. 32 కోట్ల పొదుపులు, రూ. 34 కోట్ల రుణాల పంపిణీతో సమితి ఆర్థికంగా బలోపేతమై ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సభ్యులకు పొదుపు పథకాలు, సురక్ష, అప్పు విముక్తి హామీ పథకాల ద్వారా ఆర్థిక భద్రత కల్పిస్తున్నట్లు వివరించారు. సహకార ఉద్యమ బలోపేతానికి సభ్యులందరూ ఐక్యంగా కృషి చేయాలని, పారదర్శకతతో సమితిని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు. మహాసభలో వార్షిక నివేదిక, ఆర్థిక ప్రగతిని సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై పలు తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో భాగంగా విశిష్ట సభ్యులను సన్మానించారు. సమితి సీఈవో పంతంగి సుమంత్ కుమార్, పాలకవర్గ సభ్యులు, సుమారు 400 మంది సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నగర్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్..

- 375 మందికి ఆరోగ్య పరీక్షలు
- జీర్ణాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌తో పాటు పలు ప్రత్యేక వైద్య పరీక్షలు..
- ప్రజారోగ్యానికి సేవే లక్ష్యమని నిర్వాహకులు






కాప్రా సర్కిల్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ పార్క్ నెం.1లో ఆదివారం టీమ్ విమలాకర్ ఫౌండేషన్ మరియు అపోలో హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "కుంజర యాత్ర--46" ఉచిత జీర్ణాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంప్ ఘన విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.

ఈ వైద్య శిబిరంలో మొత్తం 375 మంది పాల్గొని అల్ట్రాసౌండ్, రక్తపరీక్షలు, ఈసీజీ, 2డీ ఎకో, లివర్ ఫంక్షన్ టెస్ట్, ఎండోస్కోపీ తదితర ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిపుణులు పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, ఆరోగ్య పరిస్థితిని బట్టి తగిన వైద్య సూచనలు అందించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు ఈ ఆరోగ్య శిబిరాన్ని విశేషంగా సద్వినియోగం చేసుకోవడం ఆనందదాయకమన్నారు.

కార్యక్రమం విజయవంతం కావడంలో శ్రీనివాస్ నగర్ హౌసింగ్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ కమిటీ, స్థానిక ప్రజలు, స్వచ్ఛంద కార్యకర్తలు విశేషంగా సహకరించారు.

ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వి.ఎన్.వి. సత్యనారాయణ (నాగు), ప్రధాన కార్యదర్శి జి. సద్గురు చారి, ఉపాధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి, సి.హెచ్. రాజు రెడ్డి, జి. రమేష్, జాయింట్ సెక్రటరీలు కె. చంద్రారెడ్డి, ఎన్. శశిధరరావు, బి. నరసింహారెడ్డి, కోశాధికారి సీహెచ్. కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్. పాండు, ఎన్. రవీందర్, వి. రాఘవ ?

# జర్నలిస్టులపై మూకదాడి ప్రజాస్వామ్యంపై దాడే..!

- దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి డిమాండ్

మేడిపల్లి, జూన్:సమాజానికి నిజాలను చేరవేస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి తీవ్రంగా ఖండించారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ అంబేద్కర్ నగర్‌లో జరిగిన ఘటనలో జర్నలిస్టు విష్ణుపై మూకుమ్మడిగా దాడి చేయడం, అతని ఇంటిపై రాళ్లు రువ్వడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం, వాహనాలను ధ్వంసం చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో సీఐ జలంధర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాలనీలో జరిగిన ఘర్షణకు సంబంధించిన దృశ్యాలను విధి నిర్వహణలో భాగంగా చిత్రీకరిస్తున్న జర్నలిస్టుపై దాడి చేయడం మీడియా స్వేచ్ఛను అణచివేసే ప్రయత్నమని అన్నారు. ప్రజలకు సమాచారం అందిస్తున్న విలేకరులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడటం ఏ మాత్రం సహించబోమని హెచ్చరించారు.జరిగిన ఘటనపై పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు పోలీసులు పూర్తి హామీ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కల్మూరి ఎల్లయ్య, వి. సూర్యనారాయణ రెడ్డి, అధ్యక్షుడు శ్రీదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్, ఉపాధ్యక్షుడు చింత రమేష్, రాము యాదవ్, నాగరాజు, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, భాస్కర్, మత్స్యగిరి, భగీరథ్ రెడ్డి, కమలాకర్, కుమారస్వామి, ప్రవీణ్, వెంకట్, ఉపేందర్, సిద్దు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రెండు పోలియో చుక్కలే.. చిన్నారుల ఆరోగ్యానికి శ్రీరామరక్ష: విఠల్ నాయక్

- పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్





జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా దమ్మాయిగూడ పరిధిలోని గాంధీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రెండు పల్స్ పోలియో చుక్కలే చిన్నారుల జీవితానికి శ్రీరామరక్ష" అని పేర్కొన్నారు. దేశం నుంచి పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లిదండ్రులు ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి. సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్.ఐ.ఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్ పంపిణీ ఓటర్ల అవగాహన కార్యక్రమం -- బూత్ నెం. 57



ఈరోజు (28-06-2026) వారాసిగూడ షాహ్‌బాజ్‌గూడ ప్రాంతంలోని బూత్ నెం. 57లో ఎస్.ఐ.ఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను ఇంటింటికీ పంపిణీ చేశారు సయ్యద్ సద్దాం ఆ ఆధ్వర్యంలో సంబంధిత బిఎల్ఓ శ్రీ విజయ్, జి. చంద్రశేఖర్ అన్న, మరిపల్లి రవి అన్నతో కలిసి పాల్గొన్నాను.ఈ సందర్భంగా ఓటర్లకు ఎస్.ఐ.ఆర్ ఫారమ్‌లను ప్రజలకు ఎలా సరిగ్గా పూరించాలి, ఎలా సమర్పించాలి అనే విషయాలపై అవగాహన కల్పించాను. అలాగే ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఓటరు తమ వివరాలను ఖచ్చితంగా, సరైన సమాచారంతో ఫారమ్‌లో నమోదు చేయాలని సూచించాము జి.ఎస్.ఆర్ టీమ్ సభ్యులు బిఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు చుల్కుగా పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద ఘటన పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూన్ 28;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి కూతవేటు దూరంలోని శ్రీశైలం రోడ్డులో గల నగరవనం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పై అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు పోలీసు వారు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని శివారెడ్డి అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ వల్ల రాత్రి పూట జరిగే రోడ్డు ప్రమాదాలను కొంతవరకు తగ్గించవచ్చు అని పోలీసుశాఖ వారిని కోరారు. వాహనదారులు కూడా రాత్రి పూట ప్రయాణాలను వాయిదా వేసుకోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని చెప్పారు.



నవులూరి శివారెడ్డి, అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# కారంపూడి పట్టణం లో జరిగిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం

**పాల్గొన్న టీడీపీ నాయకులు**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూన్ 28;**



మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి పట్టణంలోని బస్ స్టాండ్ నందు ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్సా కేంద్రంలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పటరుణ టీడీపీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, నాయకులు తండా మస్తాన్ జానీ, ఆరోగ్య సిబ్బంది మరియు పట్టణ వాసులు పాల్గొన్నారు.

# నేడుకలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

**మీకోసం -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల**

**నెల్లూరు, జూన్ 28 : జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం గవర్నమెంట్ ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సం2బంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును.కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది.అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## మాచర్ల టౌన్ లో జరిగిన "పోలియో ఆదివారం"

**"నిండు జీవితానికి 2 చుక్కలు"**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 28;**



మాచర్ల టౌన్ లో ఆదివారం పోలియో చుక్కల ప్రోగ్రాం జరిగింధి. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, టీడీపీ సీనియర్ నాయకులు మద్దిగపు వెంకట్రామిరెడ్డి, యూనిట్ ఇంచార్జి శివశంకర్ నాయక్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయటం జరిగింది.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఆదివారం ఖమ్మం వాస్తవ్యులు చిలుకూరి నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులు రూ.1,01,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపర్నెంట్ కోటగిరి కిషోర్ దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.